

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

# బతుకమ్మ చీరెల పంపిణీకి ఏర్పాటు చేయాలి

**● అదనపు కలెక్టర్ శ్రీనివాస్**

నల్లగొండ, సెప్టెంబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బతుకమ్మ చీరెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 ఏండ్లు నిండి రేషన్ కార్డులో పేరు ఉన్న మహిళలకు బతుకమ్మ చీరెలు అందజేయాలని సూచించారు. జిల్లాకు 5.61 లక్షల చీరెలు అవసరం కాగా.. ఇప్పటి వరకు 4లక్షల చీరెలు వచ్చినట్లు తెలిపారు. శాలిగౌరారం, నాంపల్లి, నిడమనూరు, మిర్యాలగూడ గోదాముల్లో స్టోరేజ్ చేశామని, ఆయా మండలాల తాసీల్దార్లు, ఎంపీడీఓలు అన్ని గ్రామాలకు తరలించి అక్కడ స్టోరేజ్ చేసుకోవాలని సూచించారు. అక్కడ నుంచి గ్రామ కమిటీల నిర్ణయం మేరకు చీరెల పంపిణీ జరుగుతుందని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. డీఆర్డీఓ నోడల్ అధికారిగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ ఏడీ ద్వారక్, సివిల్ సప్లై డీఎం నాగేశ్వర్‌రావు, గిరిజన శాఖ అధికారి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**● జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 30 : అర్హులందరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మెడికల్ కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఎలక్టోరల్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఫారం 6, 7, 8, సీ-విజిల్ యాప్ గురించి వివరించారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిత్యానందం, తాసీల్దార్ శ్రీనివాస్, డీపీఎం అరుణ్‌కుమార్, మెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- **రూ.1200 కోట్లతో నల్లగొండ పట్టణాభివృద్ధి**
- **నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి

నీలగిరి, సెప్టెంబర్ 30 : ఈనెల 2న నల్లగొండలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను రాజకీయాలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని సుమారు 1200 కోట్ల రూపాలయతో నల్లగొండ పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. రోడ్ల విస్తరణ, సెంట్రల్ లైటింగ్, మెడికల్ కళాశాల, ఐటీ హబ్, పార్కులు, జంక్షన్ల అభివృద్ధి చేపట్టడం జరిగిందన్నారు. ఇవే కాకుండా వార్డుల అభివృద్ధికి మరో రూ.87కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రూ.8కోట్లతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రూ.90కోట్లతో కళాభారతి, రూ.139కోట్లతో ఉదయసముద్రం ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.216కోట్లతో దేవరకొండ రోడ్డులో తాగునీటి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. నల్లగొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి ప్రజలకు అండగా నిలబడాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కేవీ రమణాచారి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, బండారు ప్రసాద్, కొండూరు సత్యనారాయణ, బోయినపల్లి శ్రీనివాస్, సమీ, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, అదనపు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఏసీపీ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలిరావాలి

**● బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున**



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున

నల్లగొండ, సెప్టెంబర్ 30 : ఈ నెల 2న నల్లగొండలో నిర్వహించే కేటీఆర్ బహిరంగ సభకు యువత తరలిరావాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగరాజు కోరారు. శనివారం పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలోనే రూ.1400 కోట్లు వెచ్చించి నల్లగొండ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. సమావేశంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు నోమలు క్రాంతి, నాగరాజు, శివ, శంకర్, మహేశ్, హరీశ్, లింగస్వామి, నాగరాజు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ శ్రేణుల సన్నాహక సమావేశాలు

నల్లగొండ రూరల్ : ఈ నెల 2న జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో నిర్వహించే మంత్రి కేటీఆర్ ప్రగతి నివేదన సభను జయప్రదం చేయాలని మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు శనివారం సన్నాహక సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి, రాజుపేట మల్లేశ్, బడుపుల శంకర్, తవిట క్రిష్ణ, రవి, ఘట్టయ్య, జంగయ్య, సైదులు, ఆంజయ్య, శ్రీను, లింగస్వామి పాల్గొన్నారు.

# సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

**● ఎంపీపీ రమేశ్‌రాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేశ్‌రాజ్

వలిగొండ, సెప్టెంబర్ 30 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు మూడు నెలల్లో జరిగిన అభివృద్ధి నివేదికలను వివరిస్తుండగా ప్రజాప్రతినిధులు అధికారుల నిర్లక్ష్య దోరణిని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న కరెంట్ బిల్లులకు నిధులు విడుదల చేయాలని కోరారు.

## 4న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్ల ఎంపిక

రామగిరి, సెప్టెంబర్ 30 : వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ డే పరేడ్ కోసం ఈనెల 4న ఉమ్మడి జిల్లాలోని ఎంజీయూ పరిధిలో గల కళాశాలల నుంచి ఎన్‌ఎస్‌ఎస్ వలంటర్లు ఎంపిక ఉంటుందని ఎంజీయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేట్ మదిలేటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లతో ధ్రువీకరించిన బోనాఫైడ్ సర్టిఫికెట్లు, కళాశాల గుర్తింపుకార్డు తీసుకొని రావాలని కోరారు.



విష్ణుమూర్తి కుటుంబానికి ఎల్‌ఐసీ పాలసీ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను అందిస్తున్న ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ ఘన్‌శ్యాం, అధ్యాపకులు

## అధ్యాపకుడి కుటుంబానికి చేయూత

రామగిరి, సెప్టెంబర్ 30 : నల్లగొండలోని నాగార్జున ప్రభుత్వ కళాశాల(ఎన్జీ)లో కాంట్రాక్టు అధ్యాపకుడిగా పని చేస్తున్న ఓర్సు విష్ణుమూర్తి-స్వప్న దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. వారి పిల్లలు అనాథలయ్యారు. ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ ఘన్‌శ్యాం, అధ్యాపకులు, వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు తమ వంతుగా సాయంగా అందజేసిన రూ.7,57,500 లను విష్ణుమూర్తి పిల్లల పేరుతో ఎల్‌ఐసీ పాలసీ ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందుకు సంబందించిన డాక్యుమెంట్స్‌ను వారికి అందచేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మునీరొద్దీన్, అధ్యాపకులు శ్రీనివాస్, అకాడమిక్ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ చంద శేఖర్, ప్రసన్నకుమార్, నాగరాజు, మల్లేశం, సిబ్బంది సూదిని వెంకట్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

## డీడీఎన్‌ఎస్ అర్చకులకు శిక్షణ తరగతులు

రామగిరి, సెప్టెంబర్ 30 : రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో దూప, దీప, నైవేద్య సంఘం అర్చకులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు దౌలాతాబాద్ వాసుదేవశర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విప్రహిత బ్రాహ్మణ సదన్‌లో ఉదయం 10గంటలకు శిక్షణ ప్రారంభమవుతుందని తెలిపారు. ఈనెల 2, 3న నల్లగొండలోని టీఎన్‌జీఓ భవన్‌లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. అందరు సాంప్రదాయ దుస్తుల్లో హాజరుకావాలని కోరారు.

## ఎన్‌సీటీఈ సభ్యుడు శంకర్‌కు సన్మానం



శంకర్‌ను సన్మానిస్తున్న డీవీఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ శాంతికుమార్

రామగిరి, సెప్టెంబర్ 30 : నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్(ఎన్‌సీటీఈ) సభ్యుడు ప్రొఫెసర్ శంకర్‌ను శనివారం డీవీఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ దొడ్డ శాంతికుమార్ శనివారం హైదరాబాద్‌లోని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ శిక్షణలో ఎంతో మందిని టీచర్లుగా తీర్చిద్దిన సంస్థ డీవీఎం అన్నారు. ఎంఈడీ కోర్సును ప్రారంభించి విజయవంతంగా తొలి బ్యాచ్ పూర్తి చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నల్లగొండ డీవీఎం కళాశాల ప్రిన్సిపాల్ పి.గంగాధర్‌రావు ఉన్నారు.

## నేడు పోచంపల్లిలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 30 : పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఉదయం 10 గంటలకు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ ఉంటుందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యువతీ, యువకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## సీసీ రోడ్ల పనుల పరిశీలన

భువనగిరి సిటీ, సెప్టెంబర్ 30 : పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు పనులను వేగవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు.



ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

వలిగొండ, సెప్టెంబర్ 30 : మండలంలోని నాగారం గ్రామానికి చెందిన తుర్కపల్లి సురేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. బాల్య స్నేహితులు, జూనియర్ కళాశాలలో చదువుకున్న మిత్రులు శనివారం సురేశ్ కుటుంబాన్ని పరామర్శించి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మల్లం రమేశ్, రఫీ, గుండు మల్లారెడ్డి, వంగాల లింగస్వామి, బర్ల వెంకటేశం, విగ్నేశ్, బర్ల నాగరాజు, కొనపూరి శ్రీశైలం, మమత, మోటె లింగస్వామి పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, సెప్టెంబర్ 30 : నల్లగొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఇస్లాంపుర, పొట్టుగడ్డ, సిమెంట్ రోడ్డు, లైన్‌వాడ, అక్కచెల్మ ప్రాంతాల్లో ఉదయం 5.30గంటల నుంచి 11 గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

**ప్రకటన**

నా క్లయింట్ అయిన కల్లూరి రేణుక, భర్త శంకరయ్య, వయస్సు 40సం॥వృత్తి, గృహిణి, నివాసం ఇ.నెం.122/2, అప్పాజిపేట గ్రామం, నల్లగొండ మండలం & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా నేను కొనుగోలు చేసినటువంటి ఖాళీ స్థలం యొక్క ఒరిజినల్ దస్తావేజు నం.123/2023, దాని యొక్క లింకు దస్తావేజులు నం.7564/2010, తేది:30.07.2010 & 6981/2012 Dated: 09-05-2012, SRO-Nalgonda ద్వారా సంక్రమించినవి. ఇట్టి లింకు దస్తావేజు రిజిస్ట్రేషన్ ఆఫీస్ నల్లగొండ నుండి RTC బస్ స్టాండ్‌కుబైక్ పై వెలుచుండగా మార్గమద్యములో పోయినవి ఇట్టి విషయమై నల్లగొండ II Town పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు నమోదు చేసినారు సదరు ఆస్థి యొక్క వివరములు ఖాళీ స్థలం ప్లాట్ నం.14, వార్డ్ నం.4, బ్లాక్ నం.10, సర్వే నం.616/రు, విస్తీర్ణం 300.00 Sq.yards=250.83 sq.mtrs., రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో, గోకుల్ నగర్ (మామిళ్లగూడ ఏరియా) నల్లగొండ పట్టణం & జిల్లా సదరు ఆస్థి యొక్క హద్దులు ఉత్తరం: ఇతరుల భూమి సర్వే నం.614, దక్షిణం:30.00 వైడ్ రోడ్, తూర్పు: ప్లాట్ నం.13, పడమర: ప్లాట్ నం.15, ఎవ్వరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైనను ఎటువంటి అభ్యంత్రములున్నచో తగిన ఆధారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- **నాంపల్లి చంద్రశేఖర్**
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
సెల్: 9440422393

నల్లగొండ
తేది:30-09-2023